మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పాలమూరు.. హస్తగతం..!



రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ విజయదుందుభీ మోగించింది. 12 నియోజకవర్గాలు హస్తగతం అయ్యాయి. కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించడం గమనార్హం. గద్వాల జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకున్నది. ఇదిలా ఉండగా నారాయణపేట కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డి విజయం సాధించి పేట చరిత్రలోనే తొలి మహిళా ఎమ్మెల్యే గా రికార్డు సాధించింది. గెలిచిన ఆనందంలో కన్నీటి పర్యంతమైంది. నియోజకవర్గంలో 84,005ఓట్లు సాధించి 7950ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి జి మధుసూదన్‌రెడ్డి కేవలం 526 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై విజయం సాధించారు. వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డి వాహనంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానికులు దాడి చేశారు. ఆయన వాహనం అద్దం పగులగొట్టడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. పోలీసులు రంగప్రవేశం చేసి సద్దుమనిగేలా చేశారు.

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 3, ప్రభాతవార్త

- 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయకేతనం
- అలంపూర్, గద్వాలలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు..
- పేట తొలి మహిళా ఎమ్మెల్యేగా పర్ణికారెడ్డి రికార్డు
- 526ఓట్లతో ఓటమిని చవిచూసిన ఆల
- మంత్రుల ఇలాఖాలోనూ హస్తం హవా..





**హస్తం హవా..**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో హస్తం హవా కొనసాగింది. ఎగ్జిట్ పోల్స్ చెప్పిందే నిజమైంది. మొదటి నుంచి పాలమూరు జిల్లాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఆయన శ్రమకు ఫలితం దక్కింది. ఉమ్మడి జిల్లాలో 14స్థానాల్లో 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం విశేషం. అభ్యర్థులకు టికెట్ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకొని గెలుపు గుర్రాలకే టికెట్ కేటాయించడం ఇందుకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు. మక్తల్ లాంటి ప్రాంతంలో బీసీ ప్రాబల్యం ఉండడంతో పార్టీలో పేరున్న వాకిటి శ్రీహరికి కేటాయించడం, వనపర్తిలో సీనియర్ అయినా అక్కడ గెలుపు ఇబ్బంది అని భావించి చివరి నిమిషంలో టికెట్ మేఘారెడ్డికి కేటాయించడంతో మంత్రుల ఇలాఖాలో కూడా హస్తం హవా కొనసాగడం విశేషం. ఉమ్మడి పాలమూరులో అలంపూర్, గద్వాలలో మినహా కొడంగల్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, నారాయణపేట, మక్తల్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర, షాద్‌నగర్‌లో హస్తం హవా కొనసాగింది.

**నియోజకవర్గాల వారీగా గెలిచిన, సమీప అభ్యర్థులు, పార్టీల వివరాలు**

| అసెంబ్లీ నియోజకవర్గం | గెలిచిన అభ్యర్థి | మెజార్టీ | పార్టీ | సమీప అభ్యర్థి | పార్టీ |
|---|---|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | యెన్నం శ్రీనివాస్‌రెడ్డి | 16,992 | కాంగ్రెస్ | వీ శ్రీనివాస్‌గౌడ్ | బీఆర్ఎస్ |
| జడ్చర్ల | జనంపల్లి అనిరుధ్‌రెడ్డి | 14,630 | కాంగ్రెస్ | సి లక్ష్మారెడ్డి | బీఆర్ఎస్ |
| దేవరకద్ర | జి మధుసూదన్‌రెడ్డి | 526 | కాంగ్రెస్ | ఆల వెంకటేశ్వర్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| నాగర్‌కర్నూల్ | కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి | 5,004 | కాంగ్రెస్ | మర్రి జనార్ధన్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| కల్వకుర్తి | కసిరెడ్డి నారాయణరెడ్డి | 5,410 | కాంగ్రెస్ | తల్లోజి ఆచారి | బీజేపీ |
| అచ్చంపేట | చిక్కుడు వంశీకృష్ణ | 50,627 | కాంగ్రెస్ | గువ్వల బాలరాజు | బీఆర్ఎస్ |
| కొల్లాపూర్ | జూపల్లి కృష్ణారావు | 28,981 | కాంగ్రెస్ | బీరం హర్షవర్ధన్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| వనపర్తి | మేఘారెడ్డి | 24,200 | కాంగ్రెస్ | ఎస్. నిరంజన్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| జోగులాంబ గద్వాల | బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి | 7,681 | బీఆర్ఎస్ | సరితా | కాంగ్రెస్ |
| అలంపూర్ | విజేయుడు | 30,572 | బీఆర్ఎస్ | ఎస్ సంపత్‌కుమార్ | కాంగ్రెస్ |
| నారాయణపేట | పర్ణికారెడ్డి | 7,950 | కాంగ్రెస్ | ఎస్ రాజేందర్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| మక్తల్ | వాకిటి శ్రీహరి | 17,525 | కాంగ్రెస్ | చిట్టెం రామ్మోహన్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| కొడంగల్ | రేవంత్‌రెడ్డి | 31,849 | కాంగ్రెస్ | పట్నం నరేందర్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| షాద్‌నగర్ | వీర్లపల్లి శంకర్ | 6,562 | కాంగ్రెస్ | అంజయ్యయాదవ్ | బీఆర్ఎస్ |

## కాంగ్రెస్‌కు జైకొట్టిన కల్వకుర్తి..!

- బీజేపీ అభ్యర్థి ఆచారిపై కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి విజయం
- ఆరోసారి ఆచారికి చుక్కెదురు
- మూడోస్థానంతో సరిపెట్టుకున్న బీఆర్ఎస్

**కల్వకుర్తి, డిసెంబర్03, ప్రభాతవార్త:** కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయడంఖా మోగించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమీప బీజేపీఅభ్యర్థి తల్లోజు ఆచారిపై 5410 ఓట్ల మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. కాంగ్రెస్,-బీజేపీలు ప్రతి రౌండ్‌లో హోరాహోరీగా తలపడ్డాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నగర సమీపంలోని మంగళపల్లి సీవిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆది వారం కల్వకుర్తి నియోజకవర్గ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను చేపట్టారు. మొత్తం 262 పోలింగ్ బూత్‌ల్లో ఎన్నికలు నిర్వహించగా, 2,41,762 ఓటర్లకు గాను 2,01,285 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నమో దైన ఓట్లను 19 రౌండ్‌లలో అధికారులు లెక్కించారు. మొత్తంగా (పోస్టల్ బ్యా లెట్ కలుపుకుని) కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అత్యధికంగా 75,858 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారికి 70,448, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్కా జైపాల్‌యాదవ్‌కు 42,847 ఓట్లు నమోదయ్యాయి. ఇతరులకు 12,132 ఓట్లు పోలయ్యాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి 5,410 ఓట్ల మోజార్టీతో బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారిపై విజయం సాధించారు. అనంతరం కల్వకుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్ కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు నియామక పత్రాన్ని అందించారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారితో నియామక పత్రం అందుకుంటున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

**పోస్టల్ బ్యాలెట్ వివరాలు...**

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో 1526 ఓట్లు నమోదయ్యాయి. కాంగ్రెస్ పార్టీ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను అత్యధికంగా కైవసం చేసుకోగా రెండవ స్థానంలో బీజేపీ, మూడోస్థానంలో బీఆర్ఎస్, నాల్గువస్థానంలో బీఎస్పీలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు 800, బీజేపీ 479, బీఆర్ఎస్‌కు 209, బీఎస్పీకి 21, ఇతరులకు 17 నమోదయ్యాయి.



సతీమణితో కలిసి విక్టరీ సింబల్ చూపుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

## జియంఆర్‌కు పట్టం కట్టిన దేవరకద్ర నియోజకవర్గ ఓటర్లు..!

- మొదటి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా విజయం సాదించిన మధుసూధన్‌రెడ్డి
- ప్రతి రౌండ్‌లో ఉత్కంఠ - చివరకు వరించిన విజయం



**దేవరకద్ర, డిసెంబరు 03 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి గవినోళ్ళ జి. మధుసూధన్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి పై 562 ఓట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూధన్‌రెడ్డి విజయం సాదించారు. ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్ ఎంతో ఉత్కంఠంగా కొనసాగింది. నువ్వే..నేనా అనే రితిలో ఇద్దరు పోటీ పడ్డారు. చివరి రౌండ్‌లో మధుసూధన్‌రెడ్డి విజయం సాదించారు. చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్‌కు చెందిన మధుసూధన్‌రెడ్డి న్యాయవ్యాదిగా పనిచేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన మధుసూధన్‌రెడ్డి బిఏ, ఎల్ఎల్‌బి చదువుకొన్నారు. 2022 నుండి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. మొదటి ప్రయత్నంలోనే పార్టీ టిక్కెట్ సాధించి మధుసూధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

**ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం:మధుసూధన్‌రెడ్డి**

ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తాను. నీతికి, అవినీతికి మద్య జరిగిన పోటీల్లో విజయం సాదించాను. ఈ విజయం నా ఒక్కరిది కాదు. నియోజకవర్గ ప్రజలందరిది. ఎమ్మెల్యేగా గెలిపించినందుకు దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరికి ధన్యవాధాలు. పార్టీ అదిష్టానం నాయకుడు రేవంత్‌రెడ్డితో పాటు ఇతర రాష్ట్ర నాయకులకుకృతజ్ఞతలు. నియోజకవర్గంలో తిష్ట వేసిన సమస్యలన్నిటిని పరిష్కరించడానికి సాయశక్తుల కృషి చేస్తాను. దీనికి ప్రజలందరూ పార్టీలకు అతీతంగా సహకరించాలి. నాపై నియోజకవర్గ ప్రజలు పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తాను.

## మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు..

**బిఆర్ఎస్ అభ్యర్థులు నిరంజన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు ఓటమి**

**కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు పట్ల సంబరాలు**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గాలికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు. వనపర్తి, దేవరకద్ర, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. వనపర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి. నిరంజన్‌రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి. మేఘారెడ్డి 24,500 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అలాగే కొల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి. బిరం హర్షవర్ధన్ రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి. ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి. మధు సూదన్ రెడ్డి 1440 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.



జిల్లా కేంద్రంలో మేఘా రెడ్డి విజయోత్సవ ర్యాలీ

**నిరంజన్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి..** మాజి మంత్రి, వనపర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిట్యాల మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు జరుగుతుండగా కాంగ్రెస్ అభ్యర్థి. మేఘారెడ్డి ముందంజలో ఉన్నారు. దీంతోనిరంజన్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి మధ్యలోనే బయటికి వచ్చారు. అక్కడే కౌంటింగ్ కేంద్రం ముందు ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు నిరంజన్‌రెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకొని దాడికి పాల్పడ్డారు. పోలీసుల సహకారంతో నిరంజన్ రెడ్డి అక్కడి నుంచి వనపర్తిలోని ఆయన నివాప గృహానికి చేరుకున్నారు. నిరంజన్ రెడ్డి పై దాడికి పాల్పడటం పై బిఆర్ఎస్ నాయకులు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాకు దిగారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడి ఆగిపోయాయి. అక్కడికి చేరుకున్న డిఎస్పి, ఆనంద్ రెడ్డి వారిని శాంతింపజేశారు.



నిరంజన్ రెడ్డి పై దాడి పట్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా

## నిలకడగా కోయిల్‌సాగర్ నీటిమట్టం..

-ప్రాజెక్టులోకి వచ్చి చేరే జూరాల నీటి నిలుపుదల

**దేవరకద్ర, డిసెంబరు 03 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఆదివారం నిలకడగా ఉంది. ప్రాజెక్టు నీటిమట్టం ఆదివారం సాయంత్రం నాటికి ఏకంగా 32.3 ఫీట్లు ఉంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలించే నీటిని శనివారం నిలిపివేశారు. దీంతో కోయిల్‌సాగర్‌లో నీరు స్థిరంగా ఉంది. అయితే ప్రాజెక్టులో నీరు పాత అలుగు స్థాయిని దాటి చాలారోజులైంది. ప్రాజెక్టులో ఎక్కడ చూసిన కనుచూపుమేర నీరే కనిపిస్తుంది. చల్లని గాలి, చుట్టూ పర్వతాలు..నీటి అలలు...ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమర పిస్తున్నాయి. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.6 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.



## అచ్చంపేట హస్తానిదే.. ఫలించిన నిరీక్షణ..!

- కాలగర్భరంలో నియంతృత్వ పాలన...
- 49వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో డాక్టర్ వంశీకృష్ణ గెలుపు....
- సంబురాల్లో నల్లమల్ల ప్రజలు....

**అచ్చంపేట, డిసెంబర్ 03, ప్రభాతవార్త:** చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లుగా పది సంవత్సరాలుగా కొనసాగిన బీఆర్ఎస్ నియంతృత్వ పాలనను కాలగర్భంలో కలిపి అచ్చంపేట నల్లమల్ల ప్రాంత వాసులు మార్పుకు నాంది పలికారు. నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న అమాయక ప్రజలను 10 సంవత్సరాలుగా భయభ్రాంతులకు గురి చేస్తూ ఆడిందే ఆట, పాడిందే పాటగా బీఆర్ఎస్ నాయకుల తీరుపై విసుగు చెందిన అచ్చంపేట ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట ఎంతోమంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్ళ, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్రాన్ని సుభిక్షంగా మారుస్తామని అమరుల త్యాగాలపై ప్రమాణాలు చేసి 10 సంవత్సరాల పాలనలో నీళ్ల, నీధులు, నియామకాలు, మాయమాటలతో ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తూ పాలన కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ కబంద హస్తాల్లో బంధీ చేసి అందినకాడికి దోచుకున్న బీఆర్ఎస్ నియంతృత్వ పాలనను ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో చరమగీతం పాడి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకున్నారు. నల్లమల్ల ప్రాంతంలో అచ్చంపేట ప్రాంతాన్ని సిద్దిపేటగా మారుస్తామని ప్రసంగాలు చేశారే తప్ప అచ్చంపేటను ఆగం పట్టించి ఎక్కడి వేసిన గొంగడి అన్న చందంగా అచ్చంపేట అభివృద్ధిని అకాంక్షించలేకపోయారనే తపనతో మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామనే ఆలోచనతో నల్లమల్ల ప్రాంత ప్రజలు ఒక్కసారిగా 49326 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. స్థానిక నాయకుడు అయితేనే ఈ ప్రాంత ప్రజలను పట్టించుకొని అభివృద్ధికి దోహద పడుతారని ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరీక్షణను ఫలించుకునేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు నల్లమల్ల ప్రాంత ప్రజలు కృషి చేశారు. సమస్యలను పరిష్కరించాలని అడిగిన నాయకులపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించడం వల్లనే కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ లభించింది. ఎన్నికల ప్రచారంలో కూడా ఎక్కడ తగ్గకుండా తనదైన శైలిలో ప్రతిపక్ష పార్టీల నాయకుల, ప్రజా ప్రతినిధులపై విరుచుకుపడటం జీర్ణించుకోలేని ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారు. కొంత మంది బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ అదినాయకుడు వెంటే ఉంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అంతర్గతంగా ప్రచారాన్ని కొనసాగించి వంశీకృష్ణ గెలుపుకు దోహద పడ్డారు. కొంత మంది నాయకులను అతిగ నమ్మడం, వారు చెప్పిందే వేదంగా భావిస్తే క్రింది స్థాయి కార్యకర్తలు నిష్పక్షపాతంగా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను, వారి మాటలను పట్టించుకోకపోవడం వల్లనే భజన చేసే నాయకుల మాటలను నమ్మినందుకే గువ్వలకు ఓటమి తప్పలేదని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.



ఎన్నికల కేంద్రం వద్ద డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## మక్తల్ ఎమ్మెల్యేగా 17,525 ఓట్ల మెజార్టీతో వాకిటి శ్రీహరి విజయం..

**జేజేలు పలికిన మక్తల్ ప్రజలు**



నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 03 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా బడుగు బలమీన వర్గాల నేత, లోకల్ వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి అఖండ విజయం సాధించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుంచి దాదాపు ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం కనబరుస్తూ రాజకీయ ఉద్దండులైన వారికి ముచ్చెమటలు పట్టిస్తూ 17 వేలకు పైగా మెజార్టీతో గెలిపించి శాసనసభలో అడుగుపెట్టనున్నారు. ప్రారంభం నుంచి బలమైన అభ్యర్థిగా బరిలో నిలిచిన వాకిటి శ్రీహరి అన్ని వర్గాలను కలుపుకునిపోయి చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసుకుని మక్తల్ నియోజకవర్గ చరిత్రలో తన పేరును స్వర్ణాక్షరాలతో లిఖించుకున్నారు. ప్రతి ఒక్కరు వాకిటి శ్రీహరిని తమ మనిషిగా భావించడం వల్లే ఇంతటి అద్భుత విజయం దక్కిందని, ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రౌండ్ల వారిగా వివరాల్లోకి వెళితే మొత్త ఓట్లు 2,42,254 మంది కాగా 1,86,860 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరికి 74,917 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి 57,392 ఓట్లు వచ్చాయి. ఇక బిజెపి నుంచి బరిలో దిగిన జలంధర్‌రెడ్డికి 45,455 ఓట్లు వచ్చాయి. నాలుగో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి వర్కటంకు 2454 ఓట్లు వచ్చాయి. తొలి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 412 ఓట్ల ఆధిక్యం రాగా, రెండో రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 202 ఓట్లు, మూడో రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 561 ఓట్ల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత నాలుగో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 412 ఓట్ల ఆధిక్యం రాగా, రెండో రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 202 ఓట్లు, మూడో రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 561 ఓట్లు ఆధిక్యం లభించింది. ఆ తర్వాత నాలుగో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 489 ఓట్ల ఆధిక్యం, అయిదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 992 ఓట్ల ఆధిక్యం, ఆరో రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 129 ఓట్లు, ఏడో రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 119 ఓట్ల ఆధిక్యం, ఎనిమిదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1554 ఓట్లు, తొమ్మిదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 515 ఓట్లు, పదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1028 ఓట్లు, పదకొండో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1165 ఓట్లు, 12వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1891 ఓట్ల ఆధిక్యం, 13వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2248 ఓట్ల ఆధిక్యం, 14వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1253 ఓట్ల ఆధిక్యం, 15వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1453 ఓట్ల ఆధిక్యం, 16వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1075 ఓట్ల ఆధిక్యం 17వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 793 ఓట్ల ఆధిక్యం, 18వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 824ఓట్ల ఆధిక్యం, 19వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1596 ఓట్ల ఆధిక్యం, 20వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1069 ఓట్లఆధిక్యం, 21వ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు కేవలం 81 ఓట్ల స్వల్ప ఆధిక్యం లభించింది. దీనికితోడు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 958 నమోదు కాగా ఇందులో కాంగ్రెస్‌కు 531 ఓట్ల మెజార్టీ దక్కింది. దీంతో మొత్తం అన్ని రౌండ్లు కలుపుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి 17,525 ఓట్ల మెజార్టీ సాధించి కనివిని ఎరుగని రీతిలో అద్భుత విజయం సాధించారు. విజయం సాధించిన అనంతరం ప్రజలు, కార్యకర్తలు జేజేలు పలికారు. మక్తల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నేతలు బాలక్రిష్ణారెడ్డి, కొత్తకోట సిద్ధార్థరెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, కోళ్ల వెంకటేష్, కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, కల్లూరి రవికుమార్, శివరాంరెడ్డి, ఆనంద్‌గౌడ్, గణేష్‌కుమార్, ఎ.రవికుమార్, కావలి రాజేందర్, నూరుద్దిన్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఫయాజ్, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

## ఓటమికి కుంగిపోం..

**ప్రజా సమస్యల పోరాటంలో ముందుంటాం**

**మీడియా సమావేశంలో మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్**



మీడియా సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 03 ప్రభాతవార్త :** ఇప్పటి ఈ ఓటమికి కుంగిపోమని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటామని మాజీ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భూత్పూర్ రోడ్డులో ఉన్న నివాసంలో మాజీ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ప్రజల తీర్పును శిరసా వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో తనకోసం కష్టపడిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నూతన ఎమ్మెల్యే ముందుకు తీసుకుపోవాలని కోరారు. వలసల జిల్లాపేరును రూపు మార్చేందుకు తీవ్రంగా కృషి చేసినట్లు తెలిపారు. పదేళ్లుగా నియోజకవర్గానికి అనేక పనులు చేశామని మేం మంజూరు చేసి మిగిలిపోయిన పనులను కొత్త ఎమ్మెల్యే పూర్తి చేయాలని కోరారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, బడ్జెట్ హోటళ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎకోపార్కులో బర్డ్స్ ఎన్‌క్లోజర్, 26 వేల ఎకరాల్లో జంగిల్ సఫారీ, అమరరాజా పరిశ్రమ, మన్యంకొండ రోప్‌వే, ఐటి టవర్ కంపెనీల రాక, రింగ్‌రోడ్డు, హజ్‌హౌస్, క్రిస్టియన్ భవన్, జర్నలిస్టుల ఇండ్లు, మైనారిటీ గురుకుల కాంప్లెక్స్, జెఎన్‌టియు క్యాంపస్, కొత్త ఎస్పీ కార్యాలయం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వంటి అనేక పనులను పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో ఉన్న అనుబంధంతో అనేక పనులు చేశామని, మా మీద కోపంతో ఈ అభివృద్ధి పనులను ఆపవద్దని కోరుతున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఏమన్నా ఇబ్బందిపెట్టి ఉంటే అన్యతగా భావించవద్దని కోరారు. కార్యకర్తలు, నాయకులు ప్రజలు అన్ని వేళలా అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటామన్నారు. కుటుంబానికి కనీసం ఒక్కరోజు సమయం కూడా కేటాయించకుండా ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

## అలంపూర్‌లో ఎగిరిన గులాబీ జెండా..

**అలంపూర్ ఎమ్మెల్యేగా విజయుడు గెలుపు**

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి అందుకున్న ధృవపత్రం**

**కాంగ్రెస్ అభ్యర్థిపై 31.22 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు.. సంబరాలలో మునిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**



3లో

అలంపూర్ ఎమ్మెల్యేగా విజయడు గెలుపొందడంతో ధృవపత్రం అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ

# జడ్చర్లలో యువనేతకు పట్టం

## -సంబురాల్లో మునిగిన కాంగ్రెస్ శ్రేణులు...



ఊర్కొండ మండలంలో సంబురాలు నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**ఊర్కొండ, డిసెంబర్ 03 ప్రభాతవార్త:** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా యువనేత జనంపల్లి అనిరుధ్‌రెడ్డి బరిలో దిగడంతో జడ్చర్ల నియోజకవర్గ యువ నాయకులు తమ నాయకుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగి తమ నాయకుడి గెలుపుకు చేసిన కృషి ఫలించింది. దీంతో ఆదివారం ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడంతో యువనేత అనిరుధ్‌రెడ్డి 14వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు సంబురాల్లో మునిగిపోయారు. ఊర్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నికిల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ ప్రధాన రహదారిపై బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం నికిల్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరీఫ్, ఆదినారాయణ, రఫీఖ్, రవి, శివ, సంతోష్‌రెడ్డి, గణేష్, అయ్యుబ్‌పాష, అనిల్‌రెడ్డి, గోవర్ధన్, వెంకటేష్, శంకర్, సంగప్పగౌడ్ తదితరులు ఉన్నారు.

**యువనేత గెలుపుకు ధ్యాప నికిల్‌రెడ్డి కృషి :** ఊర్కొండ మండలంలో తమ యువ నాయకుడి గెలుపుకై పల్లె పల్లెన ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నికిల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై ముందుకు సాగి కార్యకర్తల్లో కొత్త జోష్‌ను నింపుతూపార్టీ గెలుపుకై అహర్నిశలు పాటు పడ్డారు. ఊర్కొండ మండలంలోఅనిరుధ్‌రెడ్డికి భారీమెజార్టీని అందించడంలో ధ్యాప నికిల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో ఊర్కొండ మండలాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పథంలో నడిపించేందుకు సన్నద్ధమైనట్లు ధ్యాప నికిల్‌రెడ్డి వివరించారు.

# కన్నులపండువలా తిరుచ్చిసేవ

## - అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం





మన్యంకొండలో స్వామి వారి తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న అర్చకులు

**దేవరకద్ర,నవంబరు 03 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా వెల్దండ వాసి



ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, డిసెంబర్ 03 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కస్టమ్స్ అధికారిగా పనిచేస్తూ వీఆర్‌ఎస్ తీసుకొని తెలంగాణ ఉద్యమంలో పని చేశారు. 2012లో ఉప ఎన్నికల్లో బీజేపీ పార్టీ నుంచి మొదటిసారిగా మహబూబ్‌నగం అసెంబ్లీ స్థానానికి గెలుపొందారు. గత కొన్ని రోజులు ముందు బీజేపీ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ నుంచి అసెంబ్లీ ఎన్నికల పోటీలో నిలిచి మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై గెలుపొందారు. వెల్దండ మండల వాసి ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందడం పట్ల వెల్దండ మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# గద్వాల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దు

## ●కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మ



**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 3 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధైర్య పడకుండా ఉండండి. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉంటుంది. నైతికంగా గద్వాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ధైర్యంగా ఉండాలని పిలుపు నిచ్చిన సరితమ్మ.

# స్థానికతకే పట్టం కట్టిన ప్రజలు

## ప్రజలే నా బలగం కార్యకర్తలు నా బలం: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి డిసెంబర్3 ప్రభాతవార్త:** నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు అంటూ గద్వాల అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. గద్వాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.



# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నినాదాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



పాన్‌గల్‌లో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



స్వీట్లు పంచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

**బాలానగర్, డిసెంబరు 03 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇటు జడ్చర్ల నియోజకవర్గంలో, అటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఆనందోత్సవాలలో మునిగిపోయారు. ఆదివారం ఈ మేరకు జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి జాతీయ రహదారిపై జై కాంగ్రెస్, జై రేవంత్‌రెడ్డి, జై అనిరుధ్‌రెడ్డి అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. అవినీతి ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పడారని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టంకట్టడం శుభసూచకమని కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అనిరుధ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని బాలానగర్ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి, పార్టీ యువ నాయకులు రాజునాయక్ తదితరులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అనిరుధ్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు కెసిఆర్ ప్రభుత్వంపై ఎంతో విరక్తితో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఆదరిస్తున్నారని అన్నారు. ప్రజల యొక్క ఆకాంక్షలను గుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పని చేస్తారని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ నాయక్, హేమ్లానాయక్, రామచందర్, రమేష్, శ్రీనివాస్ నాయక్, శ్రీనునాయక్, హాథిరం పాల్గొన్నారు.

**దేవరకద్ర,డిసెంబరు 3 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలను జరుపుకొంది. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గవినోళ్ళ మధుసూధన్‌రెడ్డి విజయం సాదించడంతో ఆ పార్టీ నాయకులు ఈ సంబరాలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండు వద్ద విజయోత్సవ ర్యాలి నిర్వహించారు. స్వీట్లు పంచి పెట్టారు. పార్టీ జెండాలు చేతపట్టుకొని నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ర్యాలిలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీబల్సుపల్లి లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు ఆదిహన్మంత్‌రెడ్డి, కొండ అంజన్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్, జవహార్, లింగన్న, కృష్ణయ్య, ఇనాయత్, ల్యాఖత్, సలీం, నరసింహ్మాలతో పాటు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కౌకుంట్లలో:** కౌకుంట్ల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలను జరుపుకొంది. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గవినోళ్ళ మధుసూధన్‌రెడ్డి విజయం సాదించడంతో ఆ పార్టీ నాయకులు ఈ సంబరాలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న కిషన్‌రావు అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలి నిర్వహించారు. స్వీట్లు పంచి పెట్టారు. పార్టీ జెండాలు చేతపట్టుకొని నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట, డిసెంబర్ 03 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపొందడంతో ఊరూరా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టపకాయలు పేలుస్తూ స్వీట్లు పంచుతూసంబురాలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సంతోషాలకు అవదులు లేకుండా కేరింతలతో బైక్ ర్యాలీలను కాంగ్రెస్ పార్టీ జెండాలతో గ్రామాల్లోని పురవీధులగుండా ర్యాలీలను నిర్వహించారు. 10 సంవత్సరాలుగా నియంత పాలనలో విసిగిపోయి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై సంబురాలు నిర్వహించారు.

**పాన్‌గల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఆదివారం నిర్వహించిన ఫలితాల్లో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు మండలంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కల్చి మిఠాయిలు పంపిణి చేశారు.

**బిజినేపల్లి, డిసెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, పేదల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్‌పార్టీ ఒకటేనని ఆపార్టీ నాయకులు కూచుకుల్ల సుహాసన్‌రెడ్డి, గగనమోని తిరుపతయ్య, మిద్దె రాములు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్‌రెడ్డి గెలుపుతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండాలు చేతపట్టి ర్యాలీలు చేశారు. టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. బిజినపల్లి సర్పంచ్ క్యామ బాలీశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలే పేదలను సంపన్నులను చేస్తాయని గుర్తించారన్నారు. జడ్పీటిసి తూము హరిచరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో కష్టాలు ఎదుర్కొని సోనియాగాంధి తెలంగాణ ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలతో పేదల జీవితాలకు వెలుగులు వస్తాయని కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. మండల నాయకులు మలిశెట్టి వెంకటస్వామి, సర్పంచ్ అమృత్‌రెడ్డి, బంగారయ్య టిఆర్‌ఎస్ సర్కార్ రైతు బంధు మినహా పేద రైతులకు చేసిందేమి లేదని విమర్శించారు. ఎంతో మంది రైతాంగానికి రుణమాఫీ ఇంకా అందలేదని కౌలు రైతులు వేసిన పంట కోసం అప్పులు పాలు చేశారని రైతుల ఆగ్రహమే వారిని ఓటమి పాలు చేసిందని అన్నారు. సంబరాల కార్యక్రమంలో కొడిదల రాము, దయాకర్‌రెడ్డి, చిక్కంద్ర రాములు, డా.తిరుమల్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, రామచందర్, అవంతి శంకర్, హరీశ్వర్‌రెడ్డి, గోవింద నాయక్, సందడి రవిందర్‌రెడ్డి, ఆంజనేయులు, వాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



**మూసాపేట, డిసెంబరు 3 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా జి. మధుసూదన్‌రెడ్డి గెలుపొందడంతో మూసాపేట మండల కేంద్రంతో పాటు సంకలమద్ది, వేముల, దాసరిపల్లి, కొమిరెడ్డిపల్లి, జానంపేట, తిమ్మాపూర్, నందిపేట తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు పేల్చిస్వీట్లు పంచుకున్నారు. ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

**చిన్నచింతకుంట, డిసెంబరు3 ప్రభాతవార్త:** తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా ఎమ్మెల్యే స్థానాలను గెలిచింది. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మదుసూదన్‌రెడ్డి సమీప ప్రత్యర్థి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై 562 ఓట్లతో విజయం సాధించారు. ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే ప్రతి రౌండ్‌లో ఉత్కంఠత నెలకొంది. చివరగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జిఎంఆర్ విజయం సాధించడంతో మండలంలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయిలను పంచి సంబరాలను చేసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన జిఎంఆర్ స్వగ్రామమైన దమగ్నాపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

**కొత్తకోట, డిసెంబర్3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఉత్కంఠగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దేవరకద్ర నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి మధ్య గట్టిపోటి జరిగింది. చివరి వరకు ఎంతో ఉత్కంఠగా జరిగిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి పోస్టల్ బ్యాలెట్ తో కలిపి 1440 స్వల్ప మెజార్టీతో గెలుపొందడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కొత్తకోట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటార్ సైకిల్‌లో ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో బాణసంచాలు కల్చి సంబురాలు జరుపుకున్నారు. కానాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రావుల సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో రోడ్ షో ద్వారా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల తెలంగాణ వచ్చిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అకాంక్షించారు. అదే విధంగా పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాయకులు పర్వత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, మట్టవెంకటయ్యగౌడ్, జయప్రకాష్, జంగయ్యయాదవ్, గోళిమధుసూదన్‌రెడ్డి, అలీ, హరికిషన్‌నాయక్, శంకర్‌నాయక్, పోలే రాజు, రామస్వామి, పుల్లయ్య, యెర్ర శ్రీను తదితరులు ఉన్నారు.

**అడ్డాకుల, డిసెంబరు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడికుర్తి మేఘారెడ్డి 25322 ఓట్ల మెజారిటీతో మంత్రిపై విజయం సాధించారు. ఘనవిజయం సాధించిన సందర్భంగా అడ్డాకుల మండలంలోని బలీదుపల్లి, కన్మనూరు గ్రామాలలో ఉవ్వెత్తున డిల్లెంపాలెం బ్యాండ్, బాజా భజంత్రీలతో టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకుంటూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ర్యాలీనిర్వహించారు. మేఘారెడ్డికి ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలందరికి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి వెంకటరామిరెడ్డి ఉపసర్పంచ్ రాధిక శ్రీనివాస్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెగారెడ్డి గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందే విధంగా ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టికి తీసుకుపోయి నిరుపేద కుటుంబాలకు సాయం అందేవిధంగా చూస్తామని వారు వెల్లడించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, మోహనరెడ్డి, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవరాజు, డిజె ఆంజనేయులు, టెంట్‌హౌస్ శ్రీను, మంద కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి, డిసెంబర్ 03 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపొందడంతో కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించుకున్నారు. కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు, హైదరాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకొని ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కల్వకుర్తితో పాటు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ నాయకుల సంబురాలుమిన్నంటాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 03 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డిపై విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించుకున్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ మార్కెట్ యార్డ్ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కార్యకర్తలు సంతోషంతో నృత్యాలు చేస్తూ బాణసంచా కాల్చి ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.







విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు









విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



సంబరాలు నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

# దేవరకద్ర అసెంబ్లీ హస్తగతం

- 562ఓట్ల తేడాతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆలపై జీఎంఆర్ గెలుపు
- భూత్పూర్‌లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు,ర్యాలీలు
- కాంగ్రెస్‌ను వీడి భంగపడ్డ ఇరువురు రాష్ట్రనేతలు
- పాలమూరు ఉమ్మడి జిల్లాల్లో రెండింటితో సరిపెట్టుకున్న బీఆర్ఎస్
- ఇరువురు మంత్రులు, మాజీ మంత్రి, ప్రభుత్వ విప్ ఓటమిపాలు




దేవరకద్ర అసెంబ్లీ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)

**భూత్పూర్,డిసెంబర్3,ప్రభాతవార్త:** గడచిన పదేళ్లుగా బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉంటూ వస్తున్న ఉమ్మడి పాలమూరు జిల్లాల ప్రజలు బీఆర్ఎస్‌కు కోలుకోని తీర్పునిచ్చారు.మార్పును కోరుకున్న ప్రజలు పద్నాలుగు అసెంబ్లీ స్థానాలకుగాను కాంగ్రెస్‌కు ఏకంగా 12స్థానాలిచ్చారు. బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరిని మాత్రమే గెలిపించారు.ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాల నుంచి కాంగ్రెస్ నుంచి ముగ్గురు మినహాయించి తొమ్మిది మంది కొత్తవారు అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా కాలుమోపనున్నారు.గెలిచినవారిలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి (కొడంగల్)తో పాటు జూపల్లి,డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,యెన్నంలు తప్పితే మిగిలిన తొమ్మిది మంది ఎన్నికైన నూతన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి కొత్తవారేనని చెప్పవచ్చు.ఇక బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన ఇద్దరెమ్మెల్యేలు అలంపూర్,గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందినవారు.ఈ ఎన్నికల్లో ఊహించనిరీతిలో ఇద్దరు మంత్రులు నిరంజన్‌రెడ్డి(వనపర్తి),శ్రీనివాస్‌గౌడ్(మహబూబ్‌నగర్)లతో పాటు మాజీ మంత్రి డాక్టర్ ఆవంచ లక్ష్మారెడి (జడ్చర్ల)లు ఓడిపోవడం గమనించతగ్గ విషయం.ఇక దేవరకద్ర అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా బోణి కొట్టి అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్న జి మధుసూధన్‌రెడ్డి త సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై 562ఓట్ల తేడాతో విజయం సాధించారు.ఓట్ల లెక్కింపులో చివరి రౌండ్ వరకు నువ్వా.. నేనా..??అన్నట్లుగా ఉన్నారు.చివరకు జీఎంఆర్ 562ఓట్లు అధికంగా తెచ్చుకుని రెండు దఫాలుగా ఎమ్మెల్యే ఉంటూ వచ్చిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఓడించారు.ఇక బీఆర్ఎస్‌లో చేరి లబ్దిపొందాలనుకుని నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో నేతలుగా పేరు తెచ్చుకున్న వీరు ఎన్నికలకు నెల రోజుల ముందు కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర నేతలుగా వ్యవహరించిన కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్,మొహ్మద్ సాధిక్‌లు కాంగ్రెస్‌ను వీడి గులాబీ కండువాలు కప్పుకున్నారు. హస్తం హవాలో గులాబీ కొట్టుకుపోగా అక్కడా కాకుండా..ఇక్కడా కాకుండా వీరిరువురి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడి అన్న చందంగా మారిందనే పలువురు రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు.



అమిస్తాపూర్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు

**కాంగ్రెస్‌లో విజయోత్సవ సంబరాలు :** జీఎంఆర్ గెలిచాడన్న వార్త వినగానే భూత్పూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,లిక్కినవీన్‌గౌడ్,కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనుల నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి కూడలి-44లో పెద్దఎత్తున బాణాసంచాలుకాల్చి,స్వీట్లుపంచిపెట్టి విజయోత్సవసంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలు పట్టుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో అమిస్తాపూర్‌లో కూడా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బాణా సంచాలు కాల్చి,ర్యాలీ నిర్వహించి విజయోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల ప్రధానకార్యదర్శి లిక్కివిజయ్‌కుమార్‌గౌడ్,జిల్లా నాయకులు గోవర్ధన్‌గౌడ్,సంజీవరెడ్డి, హరియా నాయక్,మంగలి వెంకటనారాయణ,రావులపల్లి నర్సింహులు, మొయినొద్దీన్, అన్వర్‌పాష,లట్టుపల్లి కిషన్‌రావు తదితరులతో పాటు వందలాది కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారు : కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ( భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు)**

పదేళ్ల కాలంలో రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడంలో విఫలమయ్యారని, అర్హులకు కాకుండా తన కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలను అమలు చేశారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కడుపు కాలిన యువత,నిరాశలో ఉన్న నిరుపేదలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారన్నారు.

**ప్రజావ్యతిరేక చర్యలే బీఆర్ఎస్‌ను ఓటమి పాల్జేశాయి : లిక్కి నవీన్‌గౌడ్, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు**

సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజావ్యతిరేక చర్యలే బీఆర్ఎస్‌ను ఓడించేలా చేశాయని భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ అన్నారు.పదేళ్ల కాలంగా రాష్ట్రంలో నిరుద్యోగులను కేసీఆర్ పెంచారని ఎద్దేవా చేశారు.

**తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పారు : జైదు శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు-భూత్పూర్**

సీఎం కేసీఆర్ ఏకపక్ష నిర్ణయంతో నిరుద్యోగుల్ని,ప్రజల్ని మోసం చేశారని,అందుకు ప్రతిఫలంగా ఓటమి చవిచూశారని కాంగ్రెస్ ఓబీసీ సెల్ భూత్పూర్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనువాసులు అన్నారు.కాంగ్రెస్ ప్రతిపాదించిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ తక్షణం అమలు చేస్తుందని అన్నారు.

## మూసాపేటలో బిఆర్ఎస్ పార్టీకి ఆధిక్యం

**మూసాపేట,డిసెంబరు 3 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధిక్యం కనబర్చింది. మూసాపేట మండల పరిధిలోని నందిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 495, బిఆర్ఎస్ పార్టీకి 387, బిజెపిపార్టీకి 35 ఓట్లు వచ్చాయి. దాసరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 351, బిఆర్ఎస్‌కు 347, బిజెపికి 28 ఓట్లు వచ్చాయి. కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్‌కు 720, బిఆర్ఎస్ 519, బిజెపి 49 ఓట్లు, తుంకినిపూర్ గ్రామంలో కాంగ్రెస్‌కు 149, బిఆర్ఎస్‌కి 329,బిజెపికి33 ఓట్లు, వేముల గ్రామంలో కాంగ్రెస్‌కు 1274, బిఆర్ఎస్‌కు 810, బిజెపికి 253 ఓట్లు, చక్రాపూర్‌లో కాంగ్రెస్‌కు 529, బిఆర్ఎస్‌కు 502,బిజెపికి 29ఓట్లు, స్ఫూర్తి తండాలో కాంగ్రెస్‌లో 156, బిఆర్ఎస్ 95,బిజెపికి 9ఓట్లు,గాజుల గ్రామంలోకాంగ్రెస్‌కు 504, బిఆర్ఎస్ 1206, బిజెపి 423 ఓట్లు, జానంపేలో కాంగ్రెస్‌కు 1234, బిఆర్ఎస్ 910, బిజెపికి 119ఓట్లు, అచ్చాయపల్లి గ్రామంలో కాంగ్రెస్‌కు 171, బిఆర్ఎస్‌కు 168, బిజెపికి 10 ఓట్లు, పోల్కంపల్లి గ్రామంలో కాంగ్రెస్‌కు 671,బిఆర్ఎస్‌కు 807, బిజెపికి 116 ఓట్లువచ్చాయి.తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 155, బిఆర్ఎస్‌కు 373, బిజెపికి 11 ఓట్లు వచ్చాయి. మూసాపేట మండల కేంద్రంలో కాంగ్రెస్‌కు 765, బిఆర్ఎస్ పార్టీకి 620,బిజెపికి 69ఓట్లు, సంకలమద్ది గ్రామంలో కాంగ్రెస్‌కు 304, బిఆర్ఎస్‌కు 365, బిజెపికి 22 ఓట్లు వచ్చాయి. నిజాలపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 569 ఓట్లు, బిఆర్ఎస్ పార్టీకి 1051 ఓట్లు, బిజెపికి 136 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ పార్టీకి 42 ఓట్ల మెజార్టీ వచ్చింది.

## మళ్లీ కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్ జెండా

**వీపనగండ్ల,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న కొల్లాపూర్ కోట పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు సైనికుల పనిచేసే తెలంగాణ రాష్ట్రంలోని అధికారం తీసుకొచ్చి పెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పిన మండల నాయకులు, వీపనగండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయా పార్టీలకు మించి అధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా మండల కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించి మహిళ కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు భార్యలు ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ ర్యాలీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య,మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల బలిదానంతో కన్నీరు పెట్టిన సోనియా గాంధీ విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో బలిదానాలు కావద్దని తెలంగాణను ప్రకటిస్తే, వచ్చిన తెలంగాణను కుటుంబ పాలన చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిసి 10 సంవత్సరాల తర్వాత తిరిగి కాంగ్రెస్‌పార్టీకి అధికారం ఇచ్చిన ప్రజలకు ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు 28981 వేల భారీ మెజార్టీతో గెలుపు పొందారు.మండల కేంద్రంలో భారీగా సంబరాలుర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు వైయస్ వెంకటయ్య కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన,సిపిఐ,సిపిఎం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు భారీగా ర్యాలీ పాల్గొన్నారు.

## అత్యధికం..అత్యల్పం



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్3, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 12స్థానాల్లో గెలుపొందగా, 2స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. అచ్చంపేట నియోజకవర్గంలో 242129ఓట్లుఉండగా 194077ఓట్లు పోల య్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ 92229 ఓట్లు పొంది 50627ఓట్ల మెజార్టీ సాధించి ఉమ్మడి జిల్లాలోనే 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన అభ్యర్థిగా రికార్డు సాధించారు. సమీప అభ్యర్థి గువ్వలబాలరాజుకు 50,625 ఓట్లు వచ్చాయి. కాగా అత్యల్పంగా దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జి మధు సూదన్‌రెడ్డి 541ఓట్లు పొంది సమీప అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై గెలు పొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆలకు 84150 ఓట్లు వచ్చాయి. దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,35,154 ఉండగా 1,94,543 ఓట్లు పోలయ్యాయి.

## కృష్ణమోహన్‌రెడ్డి రౌండ్ల వారిగా మెజార్టీ

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 3 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలోని 303పోలింగ్ బూత్‌లో ఎన్నికల ఫలితాలతో22 రౌండ్‌లను లెక్కించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మెజార్టీ రౌండ్‌ల వారిగా 1వ రౌండ్ 338 మెజార్టీ, 2వ రౌండ్ 999 మెజార్టీ, 3వ రౌండ్ 2375 మెజార్టీ, 4వ రౌండ్ 2701 మెజార్టీ, 5వ రౌండ్ 4242 మెజార్టీ, 6వ రౌండ్ 4540 మెజార్టీ, 7వ రౌండ్ 5880 మెజార్టీ, 8వ రౌండ్ 7609 మెజార్టీ, 9వ రౌండ్ 8194 మెజార్టీ, 10వ రౌండ్ .9640 మెజారిటీ, 11వ రౌండ్ . 9658 స్వల్ప మెజార్టీ, 12వ రౌండ్ 9111 మెజార్టీ తగ్గింది,13వ రౌండ్8747 మెజార్టీ తగ్గింది, 14వ రౌండ్ 8693 మెజార్టీ తగ్గింది, 15వ రౌండ్ 8349 మెజార్టీ తగ్గింది, 16వ రౌండ్ 7210 మెజార్టీ తగ్గింది, 17వ రౌండ్ 6790 మెజార్టీ తగ్గింది, 18వ రౌండ్ 6815 స్వల్ప మెజార్టీ పెరిగింది, 19వ రౌండ్ 7121 మెజార్టీ పెరిగింది, 20వ రౌండ్ 7738 మెజార్టీ, 21వ రౌండ్ 7763 స్వల్ప మెజార్టీ పెరిగింది, 22వ రౌండ్ 7681 మెజార్టీ తగ్గింది.

## మంత్రుల ఇలాఖాలో పరాభావం..

- గద్వాల జిల్లా కారుదే..
- నాలుగు జిల్లాల్లో హస్తం క్లీన్ స్వీప్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్3, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇద్దరు మంత్రుల ఇలాఖాలో పరాభావం చవిచూడాల్సి వచ్చింది. మహబూబ్‌నగర్‌లో వీ శ్రీనివాస్‌గౌడ్, వనపర్తిలో నిరంజన్‌రెడ్డి ఓటమిపాలయ్యారు. వనపర్తిలో మొదట మంత్రి నిరంజన్‌రెడ్డి పోటీనిచ్చినా 10రౌండ్ల తర్వాత మేఘారెడ్డి పుంజుకున్నారు. మహబూబ్‌నగర్‌లో నువ్వా నేనా అనే రీతిలో టఫ్ ఫైట్ కొనసాగింది. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి 16992 ఓట్ల మెజార్టీ సాధించగా, వనపర్తిలో ఊహించని రీతిలో తూడి మేఘారెడ్డి 24,200 ఓట్ల మెజార్టీ సాధించారు. ఇదిలా ఉండగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు గెలుపొందారు. ఎవరూ ఊహించని విధంగా అలంపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్సీ చల్లా అనుచరుడు 30వేల572 ఓట్ల మెజార్టీ సాధించగం విశేషం. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి 7,681 ఓట్ల మెజార్టీ సాధించారు

## కౌంటింగ్ కేంద్రాల దగ్గర కార్యకర్తల సందడి













## మక్తల్ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి గెలుపు చారిత్రాత్మకం

- జైమఖ్తల్ ట్రస్టు చైర్మన్ సందీప్‌కుమార్ మఖ్తల



వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సందీప్‌కుమార్ మఖ్తల

**మక్తల్,డిసెంబరు3 ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యేగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వాకిటి శ్రీహరి సంచలన విజయం సాధించడం చారిత్రాత్మకమని, ఈ విజయం మక్తల్ నియోజకవర్గ ప్రజలందరిని జై మఖ్తల్ ట్రస్టు చైర్మన్, టిడబ్ల్యుటిఐటిసి అధ్యక్షుడు సందీప్‌కుమార్ మఖ్తల్ అన్నారు. 17 వేలకుపైగా మెజార్టీతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, మక్తల్ ఎమ్మెల్యేగా గెలిచి వాకిటి శ్రీహరి సరికొత్త చరిత్ర సృష్టించారని సందీప్‌కుమార్ మఖ్తల్ అన్నారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరిని స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చారిత్రక విజయంతో మఖ్తల్ నియోజకవర్గంతో నూతన శకం ఆరంభం కానుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల నేత, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోనే బలమైన ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా యావత్ రాష్ట్రంలో ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కేటాయించాలని సందీప్ కుమార్ మఖ్తల డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, వారికి జనాభాకు తగిన ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. ఇటు చట్ట సభల్లో కాని, అటు మంత్రి పదవుల్లో సైతం అసలు ప్రాతినిధ్యం లేకుండా చేశారని, ఇప్పుడు ఎన్నికైన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతే కాకుండా మక్తల్ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దులో ఉండి, అభి వృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని అన్నారు. క్రిష్ణానది వంద కిలో మీటర్లు పారుతున్నా ఇక్కడ పొలాలు ఇంకాపచ్చగా మారలేదన్నారు. హైవే, రైల్వే సదుపాయం ఉన్నా వాటి కనెక్టివిటి మరింత పెరగాల్సిన అవసరం ఉదన్నారు.పరిశ్రమలు లేకఉపాధి కరువైందని, ఈ ప్రాం తం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన బిసి ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానంఈ దిశగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మరోసారి క్లిష్ట పరిస్థితులను సైతం తట్టుకొని ఎమ్మెల్యేగా ఎన్నికైన వాకిటి శ్రీహరికి సందీప్ కుమార్ మఖ్తల శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్



పోలీస్ అధికారులను కలిసిన జిల్లా ఎస్పీరక్షిత మూర్తి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్3,ప్రభాతవార్త:** పోలీస్ శాఖ కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ జిల్లాలో ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ముగిశాయి.వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చిట్యాల దగ్గర గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం నందు జరుగుతున్న సందర్భంగా 137 మంది కేంద్ర,రాష్ట్ర పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ.రక్షిత మూర్తి మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి అంతరాయం కలగకుండా,నియోజకవర్గాల వారిగా వేరు వేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసి,ప్రత్యేక బ్యారికెట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అల్లర్లకు, గొడవలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని,ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగియడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.అందుకు సహకరించిన వనపర్తిజిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అలంపూర్‌లో ఎగిరిన గులాబీ జెండా

**అలంపూర్ ఎమ్మెల్యేగా విజయుడు గెలుపు**

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి అందుకున్న ధృవపత్రం**

**కాంగ్రెస్ అభ్యర్థిపై 31.22 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు**

**సంబరాలలో మునిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**



అలంపూర్ ఎమ్మెల్యేగా విజయుడు గెలుపొందడంతో ధృవపత్రం అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ

**ఇటిక్యాల,డిసెంబరు 03 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగగా ఆదివారం ఎన్నికల్లో కౌంటింగ్ పూర్తి కావడంతో నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్‌కుమార్ మధ్య జరిగిన ఎన్నికల హోరాహోరీ పోరులో ఆదివారం గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌పై బిఆర్ఎస్ పార్టీనుండి పోటీచేసిన విజయుడు 31 వేయి 220 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించి అలంపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన ధృవపత్రం అందుకున్నారు. రెండవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌కు 72 వేల 550 ఓట్లు పోలయ్యాయి. అంతేకాక మూడవ స్థానంలో బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేసిన ఆర్ఎస్ ప్రసన్నకుమార్‌కు 6 వేల 36 ఓట్లు, బిజెపి పార్టీ నుండి పోటీ చేసిన రాజగోపాల్‌కు 4 వేల 630 ఓట్లు పోలయ్యాయి. మరోవైపు నోటాకు 2 వేల 3 ఓట్లు నమోదు అయ్యాయి. నియోజకవర్గంలో పోలైన ఓట్లతో కౌంటింగ్‌లో 21 రౌండ్లు ఏర్పాటు చేయగా ప్రతి రౌండ్‌లోను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు మెజార్టీ సాధిస్తూ వచ్చాడు. దీంతో సమీప కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌పై 31వేయ్యి 220 ఓట్ల మెజార్టీతో అలంపూర్ ఎమ్మెల్యేగా విజయుడు గెలుపొందారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఎన్నికల కౌంటింగ్‌లో ఎమ్మెల్యేగా విజయుడు గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు మండలాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి నివాసానికి చేరుకుని అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ శ్రేణులు గెలుపొందిన అలంపూర్ కొత్త ఎమ్మెల్యే విజయుడుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి నాయకుల సంబరాలు



**గద్వాల ప్రతినిధి డిసెంబర్3 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని వైఎస్సార్ చౌక్ దగ్గర అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రలలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్గడ్ లలో ప్రభుత్వం ఏర్పాటుకు మార్కు దాటిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి లో ఇద్దరూ ముఖ్యమంత్రి అభ్యర్థులను ఓడించిన కాటేపల్లి వెంకట రమణరెడ్డి గెలిచిన సందర్భంగా వైయస్సార్ చౌక్‌లో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీర్జాపురం రామచంద్రరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, కౌన్సిలర్ త్యాగరాజు, మండల అధ్యక్షుడు పాల్వాయిరాముడు, బిజెపి నాయకులు మల్లందొడ్డి వెంకటే శ్వర్‌రెడ్డి, బిజ్జరం తిమ్మారెడ్డి,రఘుగౌడ్, ఎల్కూరు మహేశ్, గీతరెడ్డి, సాయి నాథ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.


క్లాక్‌టవర్ వద్ద సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

## అందోలులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**జోగిపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** అందోలు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయటంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఇక్కడినుంచి మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ భారీ మెజార్టీతో విజయం సాధించటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో జోగినాథ చౌరస్తాలో, క్లాక్‌టవర్ వద్ద భారీగా టపాసులు కాల్చి, జై సిడిఆర్, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. జోగిపేట మన్సిపాలిటీలో ఈ సందర్భంగా వ్యాపారస్తులకు స్వీట్లు పంచటంతోపాటు పలు వార్డులలో కూడా కాంగ్రెస్ కౌన్సిలర్లు స్వీట్లు పంచిపెట్టారు. 13వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ రంగసురేష్ గుప్త ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ వద్ద పెద్దఎత్తున టపాసులు కాల్చటంతోపాటు వార్డులో యువకులతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఇందులో వెల్ఫేర్ కమిటి అధ్యక్షులు రంగ హరితోపాటు కాంగ్రెస్ నాయకులు సోమేష్, పట్నం మురళి, అల్లె యాదగిరి పాల్గొన్నారు.

## ఝురాసంగంలో బిఆర్ఎస్ సంబరాలు


ఝురాసంగంలో సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

**ఝురాసంగం, డిసెంబరు 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌రావుపై విజయం సాధించడంతో ఝురాసంగంలో బిఆర్ఎస్ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని పార్టీ కార్యాలయం ముందు నాయకులు మిఠాయిలు పంచుకుంటూ, పటాకులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, నాయకులు రాజ్‌కుమార్, శివశంకర్ పాటిల్, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టిలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు


కంగ్టిలో విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు

**కంగ్టి, డిసెంబరు 3, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డిపై 5766 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం పట్ల కంగ్టితోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం నాయకులు సంబరాలు చేసుకున్నారు. పటాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కంగ్టిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి సుభాష్‌చంద్రబోస్ కూడలి వరకు నాయకులు పార్టీకి, ఎమ్మెల్యే సంజీవరెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కంగ్టి గ్రామ పార్టీ అధ్యక్షులు చందర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

**మనూర్ మండలంలో...**


మనూర్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**మనూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేగా పట్లోళ్ల సంజీవరెడ్డి విజయం సాధించడం పట్ల విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి సమీప బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డిపై 5766 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంచుకుంటూ టపాసులు కాలుస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి, ఎంపిటిసి సభ్యులు తుల్జమ్మ, సిద్దారెడ్డి, మాజీ సర్పంచులు సాయిలు, అంజమ్మ, సంజీవులు, మోహన్‌రెడ్డి, భిరాదార్ దత్తు, అశోక్, రాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరు మండలంలో...**


విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**చౌటకూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అందోల్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఉపముఖ్యమంత్రి సి.దామోదర్ రాజనర్సింహ బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌పై విజయం సాధించడంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు మెజార్టీ సీట్లు రావడంతో ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పుల్కల్, చౌటకూరు మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంచుకుంటూ, పటాసులు కాలుస్తూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్‌కు, దామోదర్ రాజనర్సింహాకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఉత్సవాలు చేసుకున్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త:** మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిపై విజయం సాధించడంతో పాపన్నపేటతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచుకుంటూ, టపాసులు కాలుస్తూ కాంగ్రెస్‌కు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంరాలు చేసుకున్నారు. మండలంలో 41,429 మంది ఓటర్లు ఉండగా డిసెంబరు 30న జరిగిన ఎన్నికల్లో 34,869 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌రావుకు 18,235 ఓట్లు పోలవగా బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి 14,847 ఓట్లు రావడంతో మైనంపల్లి రోహిత్‌రావుకు మెజార్టీ ఓట్లు దక్కాయి. మల్లంపేటలో బిఆర్ఎస్‌కు 1108 ఓట్లు, కొంపల్లిలో 229 ఓట్ల మెజార్టీ వచ్చింది.

# నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

**నారాయణఖేడ్, మనూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు, సమిష్టిగా కృషి చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన పి.సంజీవరెడ్డి అన్నారు. గీతం యూనివర్సిటీలో కౌంటింగ్ ముగిసిన తర్వాత డాక్టరు సంజీవరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్ కృషి వల్లే విజయం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీగెలుపునకు కృషిచేసిన కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని గీతం యూనివర్సిటీ రుద్రారంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నారా యణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన 17 రౌం డ్లను అధికారులు ఏర్పాటుచేశారు. మొత్తం 17 రౌండ్లు పూర్తికాగా ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సంజీవ రెడ్డికి 90,281 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డికి 84,515 ఓట్లు వచ్చాయి. కాగా భూపాల్‌రెడ్డిపై కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి 5,766 ఓట్లతో విజయం సాధించారు. కొన్నిరౌండ్ల లో ఎం.భూపాల్‌రెడ్డి గట్టి పోటీని ఇచ్చారు.


మాట్లాడుతున్న డాక్టరు పి.సంజీవరెడ్డి

**సంబురాలు...**

డాక్టరు పి.సంజీవరెడ్డి గెలుపొందడంతో నియోజక వర్గంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డి ఇంటి వద్ద కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై టపకాయలు కాల్చారు.


న్యాల్‌కల్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

## న్యాల్‌కల్‌లో ఇరు పార్టీల సంబరాలు

**న్యాల్‌కల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు మెజార్టీ స్థానాలు సాధించడంతో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌పై విజయం సాధించడంతో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు


చాట్లపల్లిలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు న్యాలమదుగు హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి మెజార్టీ స్థానాలలో విజయం అందించినందుకు తెలంగాణ ప్రజలందరికీ పేరుపేరున ధన్యవాదాలు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకున్న తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్థన్‌రెడ్డి, న్యాలమదుగు మల్లారెడ్డి, బరిగె నర్సింలు, కానుగంటి రాజు, గడ్డం రాజు, గడ్డం రమేష్, చిలుముల శ్రీను, మల్లయ్య, బీరయ్య, బిక్షపతి, కిష్టయ్య, బరిగె కనకయ్య, బరిగె తిరుపతి పాల్గొన్నారు.

## విజయోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


విజయోత్సవ సంబరాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి రెండవమారు శాసనసభ్యులుగా ఎన్నికైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా కొనింటి మాణిక్‌రావు విజయం సాధించారని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కౌంటింగ్‌హాల్ బయట ఆయనపై రంగులుచల్లుతూ సంబరాలు చేసుకున్నారు. తమ కృషికి ఫలితం దక్కిందని నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్ పేర్కొన్నారు. తన గెలుపుకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే మాణిక్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఓటమిని శిరసా వహిస్తా : డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు చేతిలో ఓడిన డాక్టర్ చంద్రశేఖర్ తన ఓటమిని అంగీకరిస్తూ ప్రజల తీర్పును శిరసావహిస్తానన్నారు. ఎమ్మెల్యేగా ఓడిన అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు 83వేల మందికి కైగా మద్దతు ప్రకటించారని, ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, తనకు ఓట్లు వేసిన ఓటర్లకు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## ప్రజా తీర్పు శిరోధార్యం: భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** గత నెల 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికల్లో కష్టపడిన బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు మహిళ నాయకులకు, యువతకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం గీతం యూనివర్సిటీలో ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడతానని కార్యకర్తలు ఎవరు ఆధైర్యపడ్డవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రౌండ్‌లోనూ మైనంపల్లి రోహిత్‌దే ఆధిక్యత

**మెదక్ రూరల్, డిసెంబర్3 ప్రభాతవార్త:** శాసన సభ సాధారణ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్ తన సమీప భారాస అభ్యర్థి పద్మపై ఘన విజయం సాధించారు. వైపీఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా ఉదయం 8 గంటలకే ప్రారంభమైన ఓట్ల లెక్కింపు 14 టేబుల్స్, 20 రౌండ్లలో జరిగిన లెక్కింపులో పోస్టల్ బ్యాలెట్‌ల నుండే మైనంపల్లి రోహిత్ మెజారిటీ కనిపించింది. పోస్టల్ బ్యాలెట్లలో రోహిత్‌కు 1,253 ఓట్లు రాగా, పద్మకు 334, భాజపా అభ్యర్థి విజయ్‌కు 305 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్లలో 919 ఓట్ల ఆధిక్యంతో విజయ పరంపర కొనసాగగా, మొదటి రౌండ్‌లో రోహిత్‌కు 5,136, పద్మకు 3,725, విజయ్‌కు 213, రెండవ రౌండ్‌లో రోహిత్‌కు 3,835, పద్మకు 3,268, విజయ్‌కు 406, మూడవ రౌండ్‌లో రోహిత్‌కు 5010, పద్మకు 3,732, విజయ్‌కు 433, నాలుగవ రౌండ్‌లో రోహిత్‌కు 4,082, పద్మకు 3,504, విజయ్‌కు 504, ఐదవ రౌండ్‌లో రోహిత్‌కు 4,203, పద్మకు 3,137, ఆరవ రౌండ్‌లో రోహిత్‌కు 4674, పద్మకు 4188, విజయ్‌కు 1313, ఏడవ రౌండ్‌లో రోహిత్‌కు స్వల్పంగా మెజారిటీ తగ్గగా రోహిత్‌కు 3493, పద్మకు 3863, విజయ్‌కు 1344, ఎనిమిదవ రౌండ్‌లో రోహిత్‌కు స్వల్పగా మోజారిటీ తగ్గగా రోహత్‌కు 2917, పద్మకు 4279, విజయ్‌కు 998, తొమ్మిదవ రౌండ్‌లో రోహిత్‌కు 4196, పద్మకు 3998, విజయ్‌కు 554, పదవ రౌండ్‌లో రోహిత్‌కు 5280, పద్మకు 3678, విజయ్‌కు 1060, పదకొండవ రౌండ్‌లో రోహిత్‌కు 4618, పద్మకు 3466, విజయ్‌కు 1410, పన్నెండవ రౌండ్‌లో రోహిత్‌కు 4752, పద్మకు 4025, విజయ్‌కు 857, పదమూడవ రౌండ్‌లో రోహిత్‌కు 3890, పద్మకు 3874, విజయ్‌కు 359, పద్నాల్గవ రౌండ్‌లో రోహిత్‌కు 4948, పద్మకు 3778, విజయ్‌కు 341, పదిహేనవ రౌండ్‌లో రోహిత్‌కు 5212, పద్మకు 4101, విజయ్‌కు 481, పదహారవ రౌండ్‌లో రోహిత్‌కు 3925, పద్మకు 4920, విజయ్‌కు 646, పదిహేడవ రౌండ్‌లో రోహిత్‌కు 3494, పద్మకు 4457, విజయ్‌కు 815, పద్దెనిమిదివ రౌండ్‌లో రోహిత్‌కు 4203, పద్మకు 3634, విజయ్‌కు 431, పంతొమ్మిదవరౌండ్‌లో రోహిత్‌కు 4978, పద్మకు 4450, విజయ్‌కు 402, చివరి 20వ రౌండ్‌లో రోహిత్‌కు 2996, పద్మకు 2559, విజయ్‌కు 239 ఓట్లు వచ్చాయి. 20 రౌండ్లు ముగిసేటప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌కు 87126, భారాస అభ్యర్థి పద్మకు 76969, భాజపా అభ్యర్థి పంజా విజయ్‌కు 13657 ఓట్లు వచ్చాయి. 10157 ఓట్లు ఆధిక్యంతో పద్మపై మైనంపల్లి రోహిత్ విజయం సాధించారు.

## ఎమ్మెల్యేగా గెలుపొందిన కొత్త ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), డిసెంబర్ 3, ప్రభాతవార్త:** దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో కౌటింగ్ నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గం నుండి భారసా అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పోటీచేయగా ప్రత్యర్థులపై 53707 మెజార్టీతో గెలుపొందారు. గెలుపొందిన సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని అక్బర్‌పేటభూం పల్లి మండల భారసా అధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు జీడిపల్లి కిషన్, జీడిపల్లి సురేష్, భాస్కర్‌లు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యేగా గెలిచిన ప్రభాకర్ రెడ్డిని కలసిన భారసా నాయకులు

# అధికార పార్టీ కొంప ముంచిన అసమ్మతి

## ముందే చెప్పిన 'వార్త కథనం'

**టేక్మాల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** నవంబరు 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సిడిఆర్‌కు టేక్మాల్ మండలం నుండి 4,500 అధిక్యం ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థిదామోదర్ రాజనర్సింహను గెలిపించుకున్నారు. ఆగస్టు 3వతేదీన వార్త దిన ప్రతికలో టేక్మాల్ మండలంలో పుంజుకుంటున్న కాంగీ'రేస్' అధికార పార్టీ అసమ్మతి నాయకుల చూపు దామోదరుడి వైపు..! శీర్షికతో ప్రచురించిన విషయం తెల్సిందే కాంగ్రెస్ బలపడుతుందని ముందే చెప్పిన వార్తకథనంతో కాంగ్రెస్ కార్యకర్తలు మరింత జోరు పెంచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక నినాధంతోభారీ మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు టేక్మాల్ మండలంలో అధిక మెజార్టీని కట్టబెట్టిన విషయం తెల్సిందే. అప్పట్లో కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు పార్టీని వీడి అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెల్సిందే. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న టేక్మాల్ మండలాన్ని ఎలాగైనా తిరిగి పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు దృష్టి సాధించి పట్టుదలతో సిడిఆర్ ముందడుగు వేశారు. పల్లెపల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం పేరిట పార్టీని పటిష్ట పరిచేందుకుగాను ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి,


టేక్మాల్‌లో పుంజుకుంటున్న కాంగీ రేస్

కార్యకర్తలెవరూ భయపడొద్దు నేనున్ననంటూ మాజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశాలు ఏర్పాటుచేసి కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ నూతనొత్తేజం నింపారు. దీంతో కార్యకర్తలు పార్టీ పటిష్టతకు కృషిచేసేందుకుగాను ప్రభుత్వ వ్యతిరేకతను ఎండగట్టేందుకుగాను ముందుకు వచ్చారు.. సోషల్ మీడియాను వేదికగా మార్చుకొని ఇరు పార్టీల నాయకులు ప్రభుత్వ వ్యతిరేకవిధానలపై కామెంట్లు చేసుకున్నారు. వార్త కథనంలో వచ్చినట్టుగానే మండలంలో అసమ్మతి వర్గం ఒక్కకొక్కరుగా సిడిఆర్‌కు దగ్గరై అధికార పార్టీ బిఆర్ఎస్‌ను దెబ్బ కొట్టారు. జర్నలిస్టు కోటాలో ఎమ్మెల్యేగా పదవీ పొందిన క్రాంతికిరణ్ జర్నలిస్టులకు రావాల్సిన ఇళ్ల స్థలాలను ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపడం పట్ల నియోజకవర్గ జర్నలిస్టులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని మరీ ఆయన ఓటమికి కారణ మయ్యారన్నది నగ్న సత్యం. ఒక్క జర్నలిస్టు వంద ఓట్లను తీసుక రాలేడా అన్న నినాధాన్ని సవాల్‌గా తీసుకున్నారు. అనుకున్నదే తడువుగా వారి పనితనాన్ని చూపారు. ఓటమికి కారణమయ్యారు. టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట, సూరంపల్లి, వెల్పుగొండ, కమ్మరికత్త, బొడగట్టు గ్రామాలకు ఉన్న ప్రధాన రహదారి నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో ఎన్నిమార్లు విన్నవించిన పట్టించుకోక పోవడంతో ఆప్రాంత ప్రజలు ఓట్ల రూపంలో వ్యతిరేకతను చూపారు. మరికొంత మంది నాయకులు స్వంత పార్టీలోనే ఉన్నప్పటికి వారికి పార్టీ పదవులకు మాత్రమే పరిమితం అవడంతో వారు కూడ తీవ్ర మనస్థాపంతో ఉన్నట్లు ఆరోపణలున్నాయి. దళిత బంధు ఓటమికి కారణమనే చెప్పొచ్చు. సార్వత్రిక ఎన్నికల్లో ఆందోల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి దామోదర్ రాజనర్సింహకు టేక్మాల్ మండల ప్రజలు 4,500 ఓట్ల అధిక్యాన్ని కట్టబెట్టారు. దీంతో టేక్మాల్ మండలం తిరిగి కాంగ్రెస్ పార్టీ కంచు కోటగా మారిందని అనుకుంటు సంబురాలు చేసుకుంటున్నారు.


గజగట్లపల్లిలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

## రోహిత్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** మెదక్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్‌రావు గెలుపుతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. చిన్నశంకరంపేటలో సర్పంచి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావును ఎమ్మెల్యేగా గెలి పించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. బై బై పద్మా అంటూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలను జరుపుకున్నారు.

## దామోదర్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు


బొడ్మట్‌పల్లిలో సంబురాలు జరుపుకుంటున్న దృశ్యం

**టేక్మాల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ గెలుపు పట్ల టేక్మాల్ మండలంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుతున్నారు. పదేళ్లుగా అధికారం కోసంఎదురు చూసిన కాంగ్రెస్‌కు ప్రజలు మళ్లీ ఆవకాశం కల్పించడం పట్ల కార్యకర్తల్లోనూతనోత్తేజంతో గ్రామ గ్రామనా టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఇందులో మండల అధ్యక్షులు రమేష్, మండల నాయకులు మాన్ కిషన్, సత్యనారాయణ, కిశోర్, మజర్, సాగర్, అనిల్,, శంకరప్ప, వినోద్, మహేష్‌రెడ్డి, గోపాల్. భూషన్, శంకర్‌లతో పాటు తదితరులున్నారు.

**అల్లాదుర్గంలో...**


అల్లాదుర్గంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**అల్లాదుర్గం, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అందోల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సి దామోదర్ రాజనర్సింహ బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌పై 28,466 ఓట్ల మెజార్టీలో విజయం సాధించడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు మెజార్టీ సీట్లు రావడంతో అల్లాదుర్గంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ జండాలను చేత బూని మిఠాయిలు తినిపించుకుంటూ, పటాకులుకాలుస్తూ బ్యాండ్ మేళాలు, డీజెల చప్పుళ్ల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి.సుభాష్‌రావు దేశ్‌పాండే,బలరాం గోండ్ల, సాయిలు, సదానందం, శ్రీశైలం, కర్రెల బేతయ్య, సురేష్, బాలకిషన్ పాల్గొన్నారు.

**మెదక్ పట్టణంలో...**


సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిపై 10,157 ఓట్లు మెజారిటీతో మైనంపల్లి రోహిత్‌రావు ఘన విజయం సాధించారు. మెదక్ నియోజకవర్గంలో ఓట్లు లెక్కింపుకు గాను 14 టేబుల్స్, 20 రౌండ్లలో లెక్కించగా నియోజకవర్గంలో 2,16,240 ఓట్లు ఉండగా 1 లక్ష 84 వేల 920 ఓట్లు పోలయ్యాయి. ఆదివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు 20 రౌండ్లు పూర్తికాగా రెండు గంటల వరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. బీఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు 10,157 మోజారిటీతో ఘన విజయం సాధించారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచుకొని బాణసంచాలు కాల్చారు. మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ శ్రేణులు డీజే సౌండ్ పెట్టుకొని నృత్యాలు చేసుకుంటూ మిఠాయిలు పంచుకుంటూ బాణాసంచాలు పేల్చారు. రిటర్నింగ్ అధికారి నుండి అరుణార్తి వెంకటరమణ మైనంపల్లి రోహిత్ తరపున గెలుపు పత్రాన్ని తీసుకున్నారు.

## సునీతారెడ్డి గెలుపుతో నాయకుల సంబురాలు

**నర్సాపూర్, డిసెంబర్ 3.ప్రభాతవార్త :** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి విజయం సాధించడం పట్ల నర్సాపూర్ బిఆర్ఎస్ నాయకుల్లో కార్యకర్తల్లో నూతనోత్తేజం వెల్లివిరిసింది. దీంతో నర్సాపూర్‌లోని ఆమె క్యాంపు కార్యాలయలం వద్ద నాయకులు విజయోత్సవ సంబురాలు జరుపకున్నారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా బాణాసంచాలు కాల్చి టపాకాయలు పేల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ మేరకు నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ అధ్వర్యంలో నారాయణపూర్ గ్రామం నుండి బ్యాండ్ మేళాలతో, డప్పుచప్పుళ్ళతో జై సునీతారెడ్డి, జై బిఆర్ఎస్ అంటు నినాదాలు చేస్తు బారీ ర్యాలీగా బయిలు దేరి నర్సాపూర్ లోని ఎమ్మెల్యే సునీతారెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద కు చేరింది ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నయా జోష్‌తో నృత్యాలు, డాన్స్‌లు చేస్తు తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు స్వీట్లు పంచి పెట్టారు. అంతేగాక నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ అధ్వర్యంలో తిరిగి నారాయణపూర్ గ్రామానికి ర్యాలీగా వెళ్లడం జరిగింది, అక్కడ సర్పంచ్ అధ్వర్యంలో నారాయణపూర్‌లోని దర్గా వద్ద సర్పంచ్ మహ్మద్ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపునకు కృషి చేసిన పట్టణ ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సంబురాలను జరుపకుంటున్న బిఆర్ఎస్‌నాయకులు కార్యకర్తలు